నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 7: ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రూ.190 లక్షల మున్సిపల్ నిధులతో ఆధునీకరించిన సారథినగర్- మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జిని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్‌దత్, కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజలతో కలిసి శనివారం మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా ప్రజల కోసం వెలుగుమట్ల పార్కును ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామన్నారు. ఖమ్మం ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్‌వే మంజూరు చేసుకున్నట్లు చెప్పారు. కేఎంసీ అధికారులు బాధ్యతగా పనిచేయాలని, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని సూచించారు. పోలీసులు శాంతిభద్రతలను పటిష్టంగా అమలుచేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. 50 శాతానికంటే ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమగ్ర సర్వేను పూర్తి చేసుకున్నామన్నారు. జిల్లాలో 27 జనాభా లక్షలు ఉండగా.. అందులో కేవలం ఖమ్మం నగరంలోనే సుమారు ఆరు నుంచి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రాయల నాగేశ్వరరావు, అభిషేక్ అగస్త్య, సిద్ధార్థ విక్రమ్‌సింగ్, ఫాతిమా జోహరా, కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగులో రైతులు మెళకువలు పాటించాలి

పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

మధిర, డిసెంబర్ 7: పంటలు సాగు చేసే సమయంలో రైతులు మేళకువలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీ పుల్లయ్య సూచించారు. శనివారం చింతకాని మండలంలోని అనంతసాగర్, జగన్నాథపురం, చింతకాని గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న భూములను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు, పత్తి వ్యర్థాలను తదితర పంటలను భూమిలో కలియదున్నాలన్నారు. అలాకాకుండా వాటిని కాల్చడం వల్ల నష్టం జరుగుతుందని సూచించారు. రైతులు రోటోవేటర్‌తో కలియదున్నడం వల్ల సేంద్రీయ కార్బనం పెరుగుతుందని, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి

మాట్లాడుతున్న జిల్లా పశువైద్య అధికారి

ముదిగొండ, డిసెంబర్ 7: పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జిల్లా పశువైద్య అధికారి వెంకటరమణ అన్నారు. మండలంలోని పెద్దమండవలో శనివారం పశువైద్య శిబిరం ఏర్పాటుచేశారు. 54 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ ద్వారా మేలు జాతి దూడలు పొందవచ్చన్నారు. ప్రభుత్వ పశువైద్య శాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి లశోక్‌కుమార్, సూపర్‌వైజర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7: ఖమ్మంలోని వేణుగోపాల్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను ట్రైనీ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ శనివారం సందర్శించారు. విద్యార్థులకు అందించిన యూనిఫాంను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. హెచ్ఎం గుడిపూడి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో ఈసీఈ విద్యార్థుల స్వాగత వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7: ఖమ్మంలోని ఎస్‌బీఐటీ అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శనివారం స్వాగత వేడుకలు నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. కంప్యూటర్స్ కోర్సులకు దీటుగా ఈసీఈ, ఈఈఈ కోర్సులకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కరస్పాండెంట్ డాక్టర్ జీ.ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

కూసుమంచి, డిసెంబర్ 7: కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధాయులు విద్య బోధిస్తారని, ఇంటి వద్ద వారిని చదివించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు అన్నారు. శనివారం కూసుమంచిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి మార్గంలో నడిపించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

మధిర రూరల్, డిసెంబర్ 7: పట్టణ పరిధిలోని మడుపల్లి గ్రామంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్‌నాయక్, డాక్టర్ చెరుకూరి దివ్యశృతి ఆధ్వర్యంలో శనివారం బోదకాలు వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు శనివారం నిర్వహించారు. మడుపల్లిలో బీసీ కాలనీ, ఎస్సీకాలనీ, ఇతర కాలనీల్లో 300మందికి రక్త నమూనాలు తీసుకుని టీ హబ్‌కు పంపించామన్నారు. బోదకాలు వ్యాధి లక్షణాలు ఉన్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు..పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లాలో 85 కేంద్రాలు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం: ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం/ ఖమ్మం సిటీ, డిసెంబర్ 7: ఈ నెల 15, 16 తేదీల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) చేపట్టనున్న గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శనివారం తెలిపారు. ఈ పరీక్షల కోసం జిల్లాలో 85 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షలు నిర్ణీత తేదీల్లో ఉదయం 8:30 గంటలకు, మధ్యాహ్నం 1:30 గంటలకు రెండు సెషన్లుగా ఉంటాయని తెలిపారు. ఈ నెల 9 నుంచి అభ్యర్థులకు హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు గేట్లు మూసి వేస్తారని తెలిపారు. గేట్లు మూసిన తరువాత అభ్యర్థులను లోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. అందుకని అభ్యర్థులు సకాలంలోనే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌లో ఫొటో స్పష్టంగా లేని అభ్యర్థులు మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలపై గెజిటెడ్ అధికారి లేదా ప్రిన్సిపల్‌తో అటెస్టేషన్ చేయించి పరీక్ష కేంద్రంలోని ఇన్విజిలేటర్‌కు అందజేయాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణపై 12న ఏకసభ్య కమిషన్ విచారణ

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ ఈ నెల 12న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విచారణలు చేపట్టి అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తెలిపారు. కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యాయనం కోసం బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్‌లో ఆ రోజు ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విచారణ సాగుతుందని అన్నారు. ఎస్సీ కుల సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై తమ వినతులు ఇవ్వాలని సూచించారు.

కలెక్టరేట్‌లో ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభం

కలెక్టరేట్ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేయించారు. తాజాగా కలెక్టరేట్ భవనంలో ప్రత్యేక ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయించి శనివారం తానే స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు చిన్న చిన్న అనారోగ్య సమస్యలు తలెత్తినట్లయితే తక్షణ వైద్యసాయం పొందేందుకు ఈకేంద్రం దోహదపడుతుందని అన్నారు. అధికారులు కళావతిబాయి, రాజేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖమ్మం రూరల్, డిసెంబర్ 7: మండల కేంద్రం పెద్దతండా పంచాయతీ పరిధి బైపాస్‌రోడ్డులో గల 33/11కేవీ సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలో మెయింటనెన్స్ కారణంగా ఆదివారం ఉదయం 8:00నుంచి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏదులాపురం ఏఈ ప్రభాకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిప్రభాత్‌నగర్, టీచర్స్ కాలనీ, నాయుడుపేట. జలగంనగర్, తాళ్లేసేతండా, టీఎన్‌జీవోస్ కాలనీ, సాయిప్రభాత్ కాలనీ-2, ఆర్ఎస్‌నగర్, బీబీఎం స్కూల్ రోడ్డు ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

'హార్వెస్ట్'కు ఎన్‌సీసీ 'బీ' సర్టిఫికెట్ అనుమతి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7: ఖమ్మంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలకు ఎన్‌సీసీ 'బీ' సర్టిఫికెట్ కోర్సు అనుమతి లభించినట్లు హార్వెస్ట్ గ్రూప్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పీ.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2008లో తమ పాఠశాలకు 'ఏ' సర్టిఫికెట్ వచ్చిందని, 2024-25 విద్యాసంవత్సరం నుంచి 'బీ' సర్టిఫికెట్‌కు కూడా అవకాశం లభించిందని వివరించారు. కళాశాల విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించామని, అర్హత సాధించిన వారిని 'బీ' సర్టిఫికెట్‌కు ఎంపిక చేశామని వెల్లడించారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్ల అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7: ఖమ్మంలోని శ్రీచైతన్య పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులకు శనివారం నాసా కిట్లను అందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఎంఈవో శైలజాలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డీజీఎం చేతన్‌మాధుర్, ప్రిన్సిపాళ్లు శర్మ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షలకు అనుమతి

మధిర, డిసెంబర్ 7: టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షలు నిర్వహించుకునేందుకు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అనుమతి వచ్చినట్లు టైప్ ఇన్‌స్టిట్యూట్ శిక్షకురాలు విజయదుర్గ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ మధిర ప్రాంత విద్యార్థులు ఖమ్మం వెళ్లి పరీక్షలు రాయాల్సి అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఖమ్మంలో జిల్లాస్థాయి వంటల పోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కుక్ కమ్ హెల్పర్లకు ఖమ్మంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో జిల్లాస్థాయి వంటల పోటీలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ శనివారం తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంపికైన కుక్ కమ్ హెల్పర్లు ఈపోటీల్లో పాల్గొంటారన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

ఇందిరమ్మ యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

బోనకల్లు: మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి

కూసుమంచి, డిసెంబర్ 7: ఇందరిమ్మ యాప్ ద్వారా గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక చేస్తామని తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ కాలనీలో లబ్ధిదారుల ఎంపిక యాప్‌ను పంచాయతీ కార్యదర్శి నీరజ చేపడుతున్న సర్వేను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పార్టీలకతీతంగా నిరుపేదలకు ఇందరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై శిక్షణ

తిరుమలాయపాలెం, డిసెంబర్ 7: ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన మోబైల్ యాప్‌పై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. యాప్ వినియోగంపై తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శిలార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యనారాయణ పాల్గొన్నారు.

వివరాలన్నీ యాప్‌లో పొందుపర్చాలి

బోనకల్లు, డిసెంబర్ 7: ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఇందిరమ్మ ఇల్లు యాప్‌లో పొందుపర్చాలని జిల్లా కార్మిక సంక్షేమ శాఖ అధికారి, మండల స్పెషలాఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులకు, ఐకేపీ సీసీలకు ఇందిరమ్మ ఇల్లు యాప్‌పై తీసుకోవాల్సిన సమాచారం, యాప్‌లో ఎలా పొందుపర్చాలన్న విషయంపై ఎంపీడీవో రమాదేవి అవగాహన కల్పించారు. సర్వే ఈ నెల 20 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీవో కోటేశ్వరశాస్త్రి, ఐకేపీ ఏపీఎం పద్మాలత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్లపై అభ్యంతరాలుంటే తెలపాలి

కూసుమంచి: నోటీస్ బోర్డులో పోలింగ్ కేంద్రాల జాబితాను పెడుతున్న కార్యదర్శి మాధవి

బోనకల్లు, డిసెంబర్ 7: మండలంలోని పోలింగ్‌స్టేషన్లపై రాజకీయ పార్టీలకు అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో రురావత్ రమాదేవి సూచించారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయంలోని పోలింగ్‌స్టేషన్ వివరాలను నోటీసు బోర్డులపై అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితాలను నోటీసుబోర్డులపై ఉంచామన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 12వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయంలో తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో శాస్త్రీ, సూపరింటెండెంట్, యూడీసీ, ఎల్‌డీసీ పాల్గొన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి, డిసెంబర్ 7: మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను పెట్టామని ఈ నెల 12 వరకు వాటిపై అభ్యంతరాలు ఉంటే తమకు తెలపాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఈ నెల 12న రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేస్తామని అందులో అభ్యతరాలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు.

కిష్టారంలో సీఎంకప్ క్రీడాపోటీలు ప్రారంభం

కొణిజర్ల: సీఎం కప్ ఆకారంలో నిల్చొన్న క్రీడాకారులు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడాపోటీలు మండలంలోని కిస్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ప్రారంభమయ్యాయి. కిష్టారం క్లస్టర్‌లోని వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సయ్యద్ సమద్, గ్రామకార్యదర్శి రమణకుమార్, వ్యాయామ ఉపాధ్యాయినీ కనకమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోనకల్లు మండలంలో..

బోనకల్లు, డిసెంబర్ 7: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ -2024 క్రీడాపోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు శనివారం ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో దామాల పుల్లయ్య, గ్రామ స్పెషలాఫీసర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొణిజర్ల మండలంలో..

కొణిజర్ల, డిసెంబర్ 7 : మండలంలోని పెద్దమునగాల, తనికెళ్ల తదితర గ్రామాల్లో శనివారం సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడల అధికారి తుంబూరి సునిల్‌రెడ్డి ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, షేక్ రంజాన్, హెచ్ఎం కృష్ణయ్య, పరికపల్లి శ్రీను, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారేపల్లి మండలంలో..

కారేపల్లి, డిసెంబర్ 7 : మండలవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి పోటీలను ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు.

రేవంత్ సర్కారులో అంబేద్కర్‌కు అవమానం: నారమళ్ల

ఖమ్మం, డిసెంబర్ 7: రాజ్యంగ నిర్మాత అంబేద్కర్‌కు రేవంత్‌రెడ్డి సర్కారులో దారుణమైన అవమానం జరిగిందని బీఆర్ఎస్ నాయకుడు నారమళ్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్‌కు గత కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కీర్తి ప్రతిష్టలను అందిస్తే.. నేటి కాంగ్రెస్ సర్కారు ఘోరంగా అవమానాన్ని మిగుల్చుతోందని అన్నారు. ఖమ్మం శ్రీనివాసనగర్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ వర్ధంతి రోజున ఆయనకు నివాళులర్పించలేని స్థితిలో ఉన్న రేవంత్‌కు.. రాజ్యంగ పదవిలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఘనత, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆ సచివాల యం వద్ద నిర్మించిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అంబేద్కర్‌ని అవమానపరిచిన రేవంత్ రెడ్డికి దళితుల పట్ల ఏమాత్రమూ చిత్తశుద్ధి లేదనే విషయంలో ఎంతో స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు.

ఖమ్మం జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, డిసెంబర్ 7: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ వారంలో జరుగనున్న అండర్-14 ఇంటర్ స్కూల్స్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జట్టులో స్థానం కల్పించారు. ఎంపికలను జిల్లా సెలెక్షన్ కమిటీ బాధ్యులు తురాబ్ అలీ పర్యవేక్షించగా.. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, కో ఆర్డినేటర్ మసూద్‌పాషా, క్యాంపు మేనేజర్ ఫారూక్ సహకారం అందించారు.

జట్టులోని సభ్యులు వీరే..

ఎస్‌కే ఉజార్, వీ దక్షిత్, సీహెచ్ సాయి కార్తీక్, డీ ఐషన్ రాహుల్, ఏ సాయి సాకేత్, ఆర్ శౌరి, ఎస్ రిషికేష్, జీ సాయిచంద్ర, పీజై గణేశ్, టీ రుత్విక్, ఎల్ నిహాస్‌రెడ్డి, కే శివరెడ్డి, ఎండీ అమన్, ఎన్ చైతన్యకృష్ణ, ఏ ద్విపద్‌నాయక్, బీ తనిష్క్, కే ధనుశ్, జీ జైరామ్‌చరణ్.

'మిస్ట్'లో 'థింకింగ్ బియ్యాండ్' అంశంపై సెమినార్

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 7: స్థానిక మదర్‌థెరిస్సా అటానమాస్ ఇంజినీరింగ్ కళాశాలలో థింకింగ్ బియ్యాండ్ (విస్తృత ఆలోచన విధానం) అంశంపై కళాశాలలో శనివారం అభయా ఫౌండేషన్ మోటీవేషనల్ స్పీకర్ సుంకు బాలచంద్ర ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ప్రతి విద్యార్థి జీవితంలో సక్సెస్ సాధించాలంటే పాఠశాల స్థాయి నుంచి వినడం, రాయడం, మాట్లాడటం, చదవడం అనే అంశాలపై పట్టు సాధిస్తే తద్వారా జ్ఞాపకశక్తి, సృజనాత్మకత పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, జాకీర్‌హుస్సేన్, ఎంవీ రామచంద్రరావు, మారేశ్వరరావు, డీ సుధాకర్, పంతంగి మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రియదర్శినిలో సాయుధ దళాల పతాక దినోత్సవం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 7: మండల కేంద్రం పెద్దతండాలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా చైర్మన్ కాట్రపల్లి నవీన్‌బాబు హాజరై దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబ శ్రేయస్సుకు నిధుల సేకరణ యునిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ ఏ వెంకటరమణ, ప్రిన్సిపల్ బీ గోపాల్, శివరామకృష్ణ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాల సందర్శన

కొణిజర్ల, డిసెంబర్ 7 : స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను శనివారం ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ కే.నాగేశ్వరరావు సందర్శించారు. విద్యార్థులను వారికి అందుతున్న భోజన, వసతి సదుపాయాలు, అకాడమిక్‌కు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు సంబంధించిన అంశాలపై ముచ్చటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కేపీ ఐశ్వర్య, ఏవో కే.చంద్రయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హరిహర క్షేత్ర ఆలయానికి వెండీ నాగభరణం బహూకరణ

వేంసూరు, డిసెంబర్ 7: మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన యర్రా పుల్లయ్య, భారతి దంపతుల కుమారుడు యర్రా కృష్ణారావు, రత్నకుమారి దంపతులు గ్రామంలోని శ్రీశ్రీశ్రీహరిహర క్షేత్ర ఆలయానికి రూ.2.85 లక్షలు విలువ గల వెండీ నాగభరణాన్ని స్వామివారికి శనివారం బహూకరించారు.

రైతులపై దాడి దుర్మార్గపు చర్య

ఖమ్మం రూరల్, డిసెంబర్ 7: రైతులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని చల